ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 04 జూన్ , 2025 | పేజీలు : 06

## సుద్దాల సిపిఐ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామ శాఖ సిపిఐ ప్రధాన కార్యదర్శిగా బద్దుల శ్రీనివాస్ మంగళవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని శ్రద్ధగా నిర్వహిస్తూ గ్రామంలో సిపిఐ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో సిపిఐ పార్టీ విజయం సాధించే లక్ష్యంతో పనిచేస్తానని అన్నారు. తనకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి పదవి అప్పజెప్పిన సిపిఐ జిల్లా అధ్యక్షులు హరిచంద్రకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రూ.1500 కోట్లతో ఆలేరు అభివృద్ధికి శ్రీకారం

### గంధమల్ల ప్రాజెక్టు అభివృద్ధికితో అదనపు 52 వేల ఎకరాలకు సాగునీరు

### ఆలేరు నియోజకవర్గం తిర్మలగిరి గ్రామంలో ఈనెల 6న భారీ బహిరంగసభ..

### అభివృద్ధిని ఆశీర్వదించేందుకు ఆలేరు, భువనగిరి కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తరలిరావాలిః ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/భువనగిరి :** రూ.1500 కోట్ల నిధులతో ఆలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నట్లుగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య తెలిపారు. ఈనెల 6న ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించనున్నట్లుగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో తెలియజేశారు. ఈనెల 6న ఆలేరు నియోజకవర్గం తిర్మలాపురం గ్రామంలో ముఖ్యమంత్రి హాజరుకానున్న బహిరంగ సభ ఏర్పాట్లను బీర్ల అయిలయ్య భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో బీర్ల మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజల 30 ఏండ్ల గంధమల్ల ప్రాజెక్టు కల ముఖ్యమంత్రి చేపట్టబోవు శంఖుస్థాపనతో నెరవేరనుందని ఆయన అన్నారు. అదేవిదంగా ఆలేరు నియోజకవర్గంలో 200 కోట్లతో ఎస్సి,ఎస్టి,బిసి,మైనార్టీ విద్యార్థుల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు, మెడికల్ కాలేజి భవన నిర్మాణానికి రూ.183 కోట్లతో శంకుస్థాపన, రూ.46 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిదులతో యాదగిరిగుట్ట వేధ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన, దాతార్‌పల్లి గ్రామంలో 16 ఎకరాల్లో రూ.23 కోట్లతో వేర్ హౌజ్ గోదాముల నిర్మాణానికి శంకస్థాపన, మోటకొండూర్ గ్రామంలో పోలీస్ స్టేషన్, తహాశీల్దార్ కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయాల కోసం భనవ నిర్మాణాలకు శంకుస్థాపన, రూ.50 కోట్లతో ఆలేరు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి శ్రీకారం, కొలను పాక పుణ్యక్షేత్ర అభివృద్ధికి రూ.7.5 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన, కాల్వపల్లి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.7.5 కోట్లతో టెంపుల్ సిటికి రూ.100 కోట్లు కేటాయించి పూర్వ వైభవనం తెచ్చేందుకు మొత్తంగా రూ.1500 కోట్లతో ఆలేరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయబోతున్నట్లుగా ఐలయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుమలగిరిలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు హాజరు కానున్నారు. ఈ బహిరంగ సభలో ఆలేరు, భువనగిరి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయా నియోజకవర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలకు స్వాగతం పలకాలని కోరారు. విలేకర్ల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తీ, ఆలేరు మార్కెట్ కమిటి చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ దనావత్ శంకర్ నాయక్, మోహన్ నాయక్, పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, బెండ శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 10న సిపిఐ డిండి మండల మహాసభ

**ప్రజాపక్షం/డిండి :** జూన్ 10న డిండి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ డిండి మండల 15వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్ పార్టీ శ్రేణులకు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల మహాసభ విజయవంతానికి గ్రామస్థాయి నుండి కార్యకర్తలు, మహిళలు, యువకులు, రైతులు ఎర్రచొక్కాలను ధరించి, ఎర్ర జెండాలను చేతబట్టి కదం తొక్కుతూ మండల కార్యవర్గం ఆయా గ్రామాలకు నిర్ధేశించిన కోటా మేరకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రతి శాఖ కార్యదర్శి జన సమీకరణ విషయంలో పార్టీ సభ్యులను, కార్యకర్తలను మహాసభకు తీసుకువచ్చేలా చొరవ చూపి మహాసభను వియవంతం చేయాలని శైలేష్ సూచించారు.

## సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా పుట్టల నాగయ్య ఎన్నిక





**ప్రజాపక్షం/వేములపల్లి:** వేములపల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా పుట్టల నాగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం వేములపల్లి గ్రామం లో సీపీఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి గా పుట్టల నాగయ్యను,సహాయ కార్యదర్శి గా పుట్టల కృష్ణ ను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మాపై నమ్మకం తో అప్పగిం చిన బాధ్యత ను పటిష్టంగా అమలు చేస్తు ఈ గ్రామంలో సీపీఐ పార్టీనీ బలపరుస్తూ పేద ప్రజలకు కార్మికులకు కర్షకులకు అండగా ఉంటూ పార్టీని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జడ భీమయ్య బస్కొ పరమేష్, మాతంగి సత్యం వలంపట్ల సుధాకర్ సంపత్ మహేష్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా...

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్




**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్య అధికారులు, ఆర్‌బిఎస్‌కె వైద్యాధికారులు, ఉప జిల్లా వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లతో జరిగిన రివ్యూ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎక్కడ కూడా డెంగి, చికెన్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ జ్వారాల వంటి వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని, దోమల నివారణకు అన్ని నివాస ప్రాంతాల్లో ఫాగింగ్ చేయించాలని నీల్వ నీరు ఉన్న చోట మురుగు కాలువలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. రోజువారిగా పిహెచ్‌ఈఎల్ నుండి సీజనల్ వ్యాధులకు సంబంధించిన కేసుల వివరాలను తెప్పించి ఎక్కడైనా డెంగ్యూ కేసులు నమోదైతే చుట్టుపక్కల అన్ని నివాస గృహాల వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని అదేశించారు. ఎక్కడ కూడా తాగునీరు కలుషితం కాకుండా నీటి సరఫరాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. డ్రైడే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వందశాతం బర్త్‌ప్లానింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డెలవరీలు ఎక్కువగా ప్రభుత్వాసుపత్రిలో జరిగేలా చూడాలన్నారు. గర్భిణీలకు అన్ని చెకప్‌లు జరిపించి సేవలందించాలని, జాతీయ టికా వ్యాధి నివారణ కార్యక్రమం క్రమం తప్పకుండా పాటించాలని తెలిపారు. క్షయ, కుష్టువ్యాధి, ఎయిడ్స్ వ్యాధిగస్తులందరికి క్రమం తప్పకుండా మందులు ఇవ్వాలని అన్నారు. మెడికల్ ఆఫీసర్లు మద్యాహ్న సమయంలో తమ పరిధిలోని సబ్ సెంటర్లను తనిఖీలు చేయాలని, రాని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలన్నారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలుంటాయని అన్నారు. డిఎంహెచ్ఒ చంద్రశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కోటిరత్నం, డిప్యూటి డిఎంహెచ్ఒ జయమానూరి, డాక్టర్ నాజీయా, డాక్టర్ శ్రీశైలం, వైద్య అధికారులు, అర్‌బిఎస్‌కె సిబ్బంది, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

## పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్ తనిఖీలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రవాణా శాఖ డివిజన్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు ఈనెల 12 నుంచి ప్రారంభం కానున్న దృష్ట్యా బస్సుల ఫిట్నెస్ తనిఖీలు ఎంవీఐ ఎల్.వీరస్వామి చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ రవాణాశాఖ డివిజన్ పరిధిలో సుమారు 250 స్కూల్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం బస్సు యంత్రాలు, బాడీ పూర్తిగా నడిపే విధంగా ఉన్నాయా లేవా అని పరిశీలనలో భాగంగా పరిశీలిస్తున్నామని ఇప్పటి వరకు సుమారు 71 బస్సుల కండీషన్‌ను పరిశీలించి లోటుపాట్లు ఉంటే పాఠశాల బస్సు యాజమాన్యాలకు తెలియచేసి సరి చేసుకోవాలని కోరుతున్నామన్నారు. కండీషన్‌లో ఉన్న బస్సులను రోడ్డుపై తిరిగేందుకు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. విద్యా సంవత్సరం ఈనెల 12 నుంచి ప్రారంభం కానున్నందున బస్సులు ఉన్న పాఠశాలలు, ఇంజనీరింగ్ కళాశాలల యజమానులు ఫిట్నెస్ దృవీకరణ తప్పనిసరిగా పొందాలన్నారు. ఫిట్నెస్ పొందకుండా రోడ్డుపైకి వచ్చే స్కూల్ బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ఉరివేసుకుని యువకుడు ఆత్మ హత్య చేసుకున్న ఘటన మంగళ వారం మద్యాహ్నం జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట అఫ్జల్ రైస్‌మిల్లు ప్రాంతానికి చెందిన సారగండ్ల సాయికుమార్ అలియాస్ ఆంజనే యులు (29) గత మూడు సంవత్సరాలుగా పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ఐఫోన్‌టెక్ (ఆండ్రాయిడ్ హార్డ్వేర్ సాఫ్ట్‌వేర్) అనే పేరుమీద షాప్ నిర్వహిస్తు న్నాడు. ఇటీవల అతను ప్రేమ వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది. బంధువులు సాయికుమార్ మృతి పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని 25వ వార్డుకు చెందిన ఊట్ల సరళకు రూ.1.75లక్షల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కు మంజూరు కాగా మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి లబ్ధిదారు రాలికి చెక్కు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు ఆపదలో ఉన్న సమయంలో సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి గోదాల జానకిరాంరెడ్డి, నాయకులు చిలుకూరి బాలు, దేశిడి శేఖర్‌రెడ్డి, జాని, గిరిధర్, ఆరిప్, శ్రీనివాస్, రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** నకిలీ విత్తనాలతో రైతు లు మోసపోవద్దని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను రైతులకు పంపిణి చేస్తుందని పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, ఏవో జానకిరా ములు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గాజీనగర్ రైతు వేదికలో రెవెన్యూ గ్రామానికి ఇద్దరు రైతుల చొప్పున వరి విత్తనాలు, 14 రెవెన్యూ గ్రామా లకు ఒకరి చొప్పున పెసర విత్తనాలు అందించారు. ఏవో జానకి రాములు మాట్లాడుతూ రైతులు డీలర్ల వద్ద విత్తనాలు కొన్నప్పుడు తప్పని సరిగా రశీదు తీసు కోవాలని అన్నారు. పంట దిగుబడి వచ్చేవరకు ఆ రశీ దును దాచుకున్నట్లయితే ఏ కారణం చేత నైన పంట నష్టం జరిగిన నష్టపరిహారం కోరవచ్చని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రొఫైసర్ లతీఫ్ పాషా, ఏఈవోలు సురేష్, మల్లేష్ రైతులు పాల్గొన్నారు.




## రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలి




**ప్రజాపక్షం/మునగాల:** రైతులకు నాణ్యమైన విత్త నాలు పంపిణీ చేయాలని వ్యవసాయ యూనివర్శిటి శాస్త్రవేత్త రామకృష్ణబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో విత్తన పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమం జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వ ర్యంలో విస్తృతంగా అమలు చేస్తున్నదని అన్నారు. వరి, పెసర పంటలలో నాణ్యమైన విత్తనాన్ని వాడిన ప్పుడు దిగుబడులు కనీసం 10నుండి 15 శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ ప రిశోధన ద్వారా సేకరించి కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని రెండు, మూడు సంవత్సరాల వరకు వాడు కోవచ్చని అన్నారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు జూన్ 2న ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వి.మానస, కెవికె గడ్డిపల్లి శాస్త్ర వేత్త ఎ.కిరణ్, మండల వ్యవసాయశాఖ అధికారి రాజు, మార్కెట్ కమిటి డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, వ్యయసాయ విస్తరణ అధికారులు రమ్య, రేష్మా, భవాని, నాగు, రైతులు యాదిగిరి, వెంకటరెడ్డి, కోటి రెడ్డి, నాగయ్య, వీరారెడ్డి, సైదులు, కపీల్, రామయ్య, అరవింద్, మట్టయ్య, రాధకృష్ణ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలిపెట్టు

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** పాఠశాలలు ప్రారం భమయ్యే సమయంలో ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు నిర్ణయం తీసుకోవడం ప్రాథమిక విద్యకు గొడ్డలిపెట్టు లాంటిదని ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యా యుల సంఘం జిల్లా అధ్యక్షులు వాంకుడోతు వెంక న్ననాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ముంద స్తుగా ఉపాధ్యాయులు బడిబాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో తరగతి గదికి ఉపాధ్యా యుడు ఉండాలని ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యా యులు ప్రభుత్వాన్ని కోరుతున్నా అమలు సాధ్యం కావడం లేదన్నారు. ఒకటవ తరగతినుండి ఐదవ తరగతి వరకు మొత్తం 18 సబ్జెక్టులు ఉంటాయని 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు బోధించడం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వ ఉపాధ్యా యుల సర్దుబాటు ప్రక్రియను వెంటనే ఉపసంహరిం చుకోవాలని, జూన్ 30 నాటికి పాఠశాలల్లో విద్యా ర్థుల సంఖ్యను లెక్కించే అవకాశం ఉంటుందన్నారు. ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు ఉన్న ఉపాధ్యా యులు విద్యార్థి నిష్పత్తిలో ప్రధానోపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ముఖ్యమంత్రి,మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కి రిటైర్మెంట్ వయస్సు 60 నుండి 65 సంవ త్సరాలకు పెంచడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి,మంత్రుల చిత్రపటాలకు అంగన్‌వాడీలు క్షీరాభిషేకం చేశారు. అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ లకు రిటైర్మెంట్ వయస్సుతోపాటుగా రిటైర్మెంట్ బెని ఫిట్స్ లక్ష నుండి రెండు లక్షల వరకు పెంచుతూ ప్రకటించినందుకు ఐఎన్‌టియుసి అనుంబంధ సంఘమైన ఇందిరా ప్రియదర్శిని అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళ వారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరా సెంట ర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు ఉత్త మ్‌కుమార్ రెడ్డి, ధనసరి సీతక్కల చిత్రపటాలకు క్షీరా భిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మాటలు చెప్పే ప్రభుత్వాలు చూశాము గానీ చెప్పిన మాటలను నిలబెట్టుకున్న ప్రభుత్వం ప్రజాప్ర



భుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీ యూసీ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గుర వయ్య,చిట్యాల అమర్‌నాద్ రెడ్డి,మేళ్ళచెర్వు ముక్కంటి, సలికంటి జానయ్య,మద్దం నాగేందర్, అంగన్‌వాడీ టీచర్లు శాంతారాజ్యం,రాములమ్మ, సునీత కుమారి,సుధారాణి,కళ్యాణి, సుజాత, రేణుక, అక్కమ్మ,తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెండో ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న అధ్యాపకులను 2023 మే 4 అప్పటి ప్రభుత్వం సుమారు 3500 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీస్‌ను క్రమబద్దీకరించడం చేయడం జరిగిందని టిజిజెఎల్ఎ 475 అసోసియేట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కళాశాలలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సర్వీస్ రూల్స్ ప్రకారం ఇంక్రిమెంట్ ఉంటుందని, గత సంవత్సరం 2024లో ఎలాంటి అటంకం లేకుండా మొదటి ఇంక్రిమెంట్‌ను రాష్ట్ర వ్యాప్తంగా క్రమబద్దీకరించబ డిన అందరి లెక్చరర్లకు సర్వీస్‌రూల్స్ మేరకు ఈ సంవత్సరం మాత్రం ప్రభుత్వం నుంచి గాని కోర్టుల నుంచి గాని ఇంటర్మీడియట్ ఉన్నతాధికారుల నుంచి గాని ఎలాంటి లిఖితపూర్వకమైన అదేశాలు లేనప్ప టికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్లకు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ మౌఖిఖ అదేశాలు ఉన్నాయని చెప్పి ఇంక్రిమెంట్‌ని ఆపడం జరిగిందన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 3500 మంది లెక్చరర్లు ఆందోళన గురవుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అడ్వాన్స్ సప్లమెంటరీ పేపర్ వాల్యులేషన్‌లో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చ రర్ అసోసియేట్ 475 రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మూల్యంకన క్యాంపులలో నల్లబ్యాడ్జిలు పెట్టి నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికా రులు స్పందించి రెండో ఇంక్రిమెంట్‌ను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ కృష్ణ, గుణగంటి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

## జాతీయ కబడ్డీ రెఫరీగా వీరస్వామి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మచిలీపట్నం బీచ్‌లో ఈనెల 5వ తేదీ నుండి 8వ తేధీ వరకు జరగనున్న 12వ జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు గానూ టెక్నికల్ అఫీషియల్ (అంపైర్)గా సూర్యా పేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గ పరి ధిలోని గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన కొంపెల్లి వీరస్వామి ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసి యోషన్ అధ్యక్షులు కాసాని వీరేశం ముదిరాజ్,తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియోషన్ ప్రధానకార్యదర్శి మహేందర్ రెడ్డి మంగళ వారం తెలిపారు. ఈ జాతీయ స్థాయి పోటీలలో భారతదేశం నలు మూలల నుండి అన్ని రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొం టారు. గతంలో 49వ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో కూడా రెఫరీగా,వివిధ రాష్ట్ర స్థాయి కబడ్డీ రెఫరీగా వీరస్వామి వ్యవ హరించడం జరిగింది. ప్రస్తుతం హైదరాబాద్లోని జాన్సన్ గ్లామర్ స్కూల్ సిబిఎస్‌సి నాచారం స్కూల్‌లో కబడ్డీ కోచ్‌గా విధులు నిర్వహి స్తున్నారు. వీరస్వామి ఎంపికపట్ల స్కూల్ ప్రిన్సిపల్ ,యాజ మాన్యం,తెలంగాణ కబడ్డీ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

## మద్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/కోదాడ:** మద్యంతాగి వాహనాలు నడుపుతున్న ఐదు గురు వ్యక్తులను అరెస్టు చేసి కోదాడ స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్టేట్ సత్యనారాయణ ముందు మంగళవారం హాజరుపర్చగా నలుగురికి జైలుశిక్ష రెండువేల జరిమాన, మరోకరికి రెండువేల జరిమాన విధించినట్లు కోదాడ పట్టణ సిఐ శివశంకర్ తెలిపారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా పట్టు బడ్డారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి రెండువేల జరిమానా లతో పాటు ఒకరోజు జైలుశిక్ష విధించినట్లు తెలిపారు. కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం రంగా ధియేటర్ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు మద్యంసేవించి వాహనాలు నడుపుతున్న క్రమంలో వారిని పట్టుకొని కోర్టు ముందు హాజరుప ర్చగా ఇద్ద రికి రెండువేల జరిమాన, ఒకరోజు జైలుశిక్ష, మరొకరికి రెండువేలు జరిమాన విధించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహ నాలు నడిపే వారిపై కఠిన చర్యలుంటాయని తెలిపారు.

## బిజెపి చివ్వెంల మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** బిజేపి చివ్వెంల మండల కార్యవర్గ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మాదవరపు అనిల్ ఆధ్వ ర్యంలో పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నుకు న్నారు. మండల ప్రధాన కార్యదర్శులుగా దొంగరి అంజయ్య, కెయ్యాల రాజకుమార్, ఉపాధ్యక్షులుగా బాణోతు ధనమ్మ, ధారవత్ వీరన్న, గన్నోజు భరత్‌చారి, షేక్ జానిపాషా, కార్యదర్శులుగా ధార వత్ రఘు, పగిళ్ల జానయ్య, పెద్దపోలు రాజశేఖర్, లింగ, కోశాధి కారిగా తండ సైదులు లను నియమించడం జరిగింది. ఈ సంద ర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను సంకినేని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల సభ్యులు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పేర్వాల లక్ష్మ ణ్‌రావు, ధారావత్ శ్రీనివాస్‌నాయక్, మండల నాయకులు బిట్టు నాగరాజు, జంపాల వెంకన్న, రాచకొండ రామకృష్ణ పాల్గొన్నారు.





## సిఎంకి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ నియోజకవర్గానికి 200 కోట్ల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజురు చేసిన సందర్భంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఎస్టి నియోజకవర్గమైన దేవరకొండకు అన్ని విధాలుగా అభివృద్ధి నిదులిచ్చి అభివృద్ధికి దోహద పడాలని సిఎం రేవంత్‌రెడ్డిని బాలునాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ఎంఎల్‌ఏ జైవీర్‌రెడ్డి ఉన్నారు.

## ఖబరస్తాన్‌ను శుభ్రం చేసి మౌలిక వసతులు కల్పించాలి



**ప్రజాపక్షం/కోదాడ:** బక్రీద్ పండుగ సమీపిస్తున్నందున ముస్లీంల స్మశాన వాటిక (ఖబరస్తాన్)లో పెరుగుతున్న పిచ్చి కంపచెట్లను తొలగించి శుభ్రం చేయాలని ఖబరస్తాన్ అడ్‌హక్ కమిటి ఇన్‌ఛార్జి ఎండి అజహర్ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని మేనేజర్ రాబిన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అజహర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ రోజున ముస్లీంలు చనిపోయిన వారి తల్లిదండ్రులు, బంధువులు సమాదుల వద్ద ప్రార్ధనలు చేసేందుకు వస్తారని అన్నారు. మున్సిపల్ అధికారులు ఖబరస్తాన్‌ను శుభ్రం చేసి వీధి దీపాలు, తాగునీరు, మౌళిక వసతులు కల్పించాలన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులు

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల పరిధిలోని చింతలపాలెం గ్రామం లో భూభారతి చట్టం (2025)అమల్లో భాగంగా రెవెన్యూ సదస్సు ను మండల స్థానిక తహశీల్దార్ అనిల్ కుమార్ మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల నుంచి భూముల సమస్యలకు మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించారు.అనంతరం వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. భూ సమస్యలపై అధికారులే రైతుల వద్దకు వెళ్లి, రూపాయి ఫీజు లేకుండా దరఖాస్తులు తీసుకొని పరిష్కరిస్తామని తెలిపారు, ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగమణి, ఆర్ ఐ లక్ష్మి కాంత్, రెవెన్యూ సిబ్బంది కృష్ణవేణి, రాజేష్, నాగయ్య, అంజి, భవాని, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**ప్రజాపక్షం/చింతపల్లి:** భూ సమస్యలు పరిష్కరించేందుకే గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు తహసిల్దార్ రామకాంత్ శర్మ అన్నారు. మండల పరిధిలోని నెల్వపల్లి గ్రామంలో తహసిల్దార్ రమాకాంత్ శర్మ, వర్కాల గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ హర్షద్ ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూ భారతి చట్టం అమలులో భాగముగా రెవెన్యూ సదస్సులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయా గ్రాపంచాయతీలలో రైతుల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. నెల్వపల్లి గ్రామంలో 23 దరఖాస్తులు, వర్కాల గ్రామంలో 48 దరఖాస్తులను రైతుల నుండి అధికారులు స్వీకరించారు. నేడు కొక్కిరాల గౌరారం, పీకేపల్లేపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామ రైతులు ఈ సదస్సుకు హాజరై భూ సమస్యలు ఏమైనా ఉంటే పూర్తి ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని తాహసిల్దార్ కోరారు.

## మన ఊరి పిల్లలను మనబడిలోనే చేర్పిద్దాం




**ప్రజాపక్షం/కోదాడ:** మన ఊరి పిల్లలను మన పాఠశాలలో చేర్పించి మన ఊరి బడిని కాపాడుకుందామని టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమయ్య అన్నారు. మంగళవారం కోదాడ యూటిఎఫ్ డివిజన్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థుల నమోదు ప్రచార జాత వాహనాన్ని పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికే నష్టమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందడంతో పాటు ఫీజుల భారం నుండి ఉపశమనం పొందాలన్నారు. బడుల బాగు కోసం పిల్లలందరికి అంతరాలు లేని విద్యను అందించడానికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ కృషిలోని భాగమే ఈ ప్రచార జాత అన్నారు. టిఎస్ యూటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రచార జాత మంగళ, బుధ వారాల్లో కోదాడ నియోజకవర్గంలోని అన్ని మండలంలోని గ్రామాల్లో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు పాండురంగచారి, జనార్ధన్, శ్రీదేవి, పిచ్చయ్య, మైసయ్య, శ్రీనివాసరావు, అంజి, పిడతల శ్రీనివాసరావు, ఎండి హమీద్, కిషోర్, మాతంగి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల దరఖాస్తులను పూర్తిగా దర్యాప్తు చేయలేదు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ప్రజాపాలనలో ప్రజల నుండి రేషన్ కార్డుల కొరకు స్వీకరించిన దరఖాస్తులను పూర్తిగా దర్యాప్తు చేయలేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా సివిల్ సప్లై అధికారి యాదాద్రి భువనగిరి జిల్లా అధికారికి, జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాప్రయోజనార్ధం కొత్తగా గతంలో ఉన్న రేషన్ కార్డులందు కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకొనుటకు అవకాశం కల్పించమని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఈ



సంవత్సరం జనవరి మాసంలో ప్రజా పాలన వార్డుల వారీగా, జిల్లాలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో ఏర్పాటుచేసి అందులో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయుటకు గాను దరఖాస్తులు స్వీకరించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం కవిత నర్సింహాచారీ, రాజు, రమేష్ పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాల చిరు సంచుల పంపిణీ



**ప్రజాపక్షం/చండూరు:** లైసెన్స్ ఉన్న విత్తన డీలర్ల వద్ద మాత్రమే రైతులు నాన్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు నాణ్యమైన విత్తనాల చిరు సంచుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు నాణ్యమైన విత్తన చిరు సంచులను పంపిణీ చేశారు. రైతులకు అధికారులు అందుబాటులో ఉంటూ పంట సాగుపై సలహాలు సూచలను చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రేవతి , ఏఈఓ అనూష, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం , ఏఎంసి డైరెక్టర్ భూత రాజు ఆంజనేయులు , నల్పరాజు రామలింగయ్య , తలారి నర్సింహ్మా , మాజీ మండల కాంగ్రేస్ అధ్యక్షులు పల్లె వెంకన్న, ఎండి సుజాఉద్దీన్ , పిఎసిఎస్ డైరెక్టర్ కట్ట బిక్షం , అబ్బనబోయిన లింగయ్య , మేకల వెంకట్ , పాల్వాయి దామోదర్‌రెడ్డి , ఇరిగి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సానిటేషన్ మెటీరియల్ రేటు కాంట్రాక్టు దరఖాస్తులు

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** రాబోవు వర్షాకాలం సందర్భంగా నల్లగొండ జిల్లాలోని (868) గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టుటకు గాను అవసరమగు సానిటేషన్ మెటీరియల్ రేటు కాంట్రాక్టు గ్రామ పంచాయతీలకు సరఫరా చేయుటకు ఆసక్తి గల వారి నుండి సీల్డ్ టెండర్స్ కోరబడుచున్నట్లు జిల్లా పంచాయతి అధికారి తెలిపారు., ఆసక్తి గల వారు, వారి యొక్క ఫర్మ్ లెటర్ పాడ్ జి ఎస్ టి తో పాటు దిగువ చూపిన సమాచారంతో కూడిన సీల్డ్ కొటేషన్లు ఈనెల4నుండి7 మధ్యాహ్నం 02:00 గంటల జిల్లా పంచాయతి అధికారి వారి కార్యాలంయ లో సమర్పించాలన్నారు.ఈ టి టెండర్ 7న సాయంత్రం 04:00 గంటలకు తెరవబడుతుందని వివరించారు.



## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం ప్రారంభం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో మంగళవారం నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమాన్ని డా. స్వరూపరాణి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కల్తీ విత్తనాల భారీన పడకుండా సొంతగా విత్తనాలను తయారు చేసుకోవాలని సూచించారు. రైతన్నకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే ఉద్యేశ్యంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటి ఆధ్వర్యంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇద్దరు రైతులకు నాణ్యమైన్న విత్తనాలను సబ్సిడికే అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్, ఏఈవోలు రైతులు శ్రీను, మల్లారెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్టకి చెందిన కీర్తి వెంకటేశ్వర్లు యాదగిరిగుట్ట నుంచి వడాయిగూడెం గ్రామానికి తన లూనా టివిఎస్ ఎక్స్‌ఎల్ బైక్ మీద వెళ్ళాడు. తిరిగి యాదగిరిగుట్టకి వస్తుండగా వడాయిగూడెం బస్ స్టేజ్ వద్ద యుటర్న్ తీసుకుంటుండగా, యాదగిరిగుట్ట నుండి రాయగిరి గ్రామం వైపు వెళ్తున్న టిప్పర్ లారీ డ్రైవరు అతి వేగంగా, అజాగ్రత్తగా లూనా బైక్ ను ఢీకొన్నాడు. దీంతో తన బండి మీద నుండి కింద పడి పోవడంతో తలకి, ఇతర చోట్ల బలమైన రక్త గాయాలు అయి అక్కడికక్కడే మరణించాడు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం



**ప్రజాపక్షం/మోతె:** భూభారతి ద్వారా రెవిన్యూ సదస్సులో భూ సమస్యలు సత్వరంగా పరిష్కరించడం జరుగుతుందని తహసిల్దార్ వెంకన్న అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కూడలి, అన్నారిగూడెం గ్రామాల్లో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రెవిన్యూ గ్రామాలు కలిపి 108 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. నేడు సర్వారం, నేరేడువాయి రెవిన్యూ పరిధిలోని భూ సమస్యలను ఆయా గ్రామాల్లో నిర్వహించే సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుజిత్, ఆర్ఐ కరుణాకర్‌రెడ్డి, సర్వేయర్ ఖాజా, జూనియర్ అసిస్టెంట్లు నాగయ్య, ఉపేందర్, వంశీ, సుధాకర్, వేణు పాల్గొన్నారు.

### భూభారతి చట్టంలో రైతుల సమస్యలు పరిష్కరం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని సరంపేట, సరంపేట తండా, బట్లపల్లి గ్రామాలలో మంగళవారం రెవిన్యూ సిబ్బంది రెండు టీములుగా బయలుదేరి సారంపేటలో 141, బట్లపల్లిలో 32, మొత్తము 174, అందులో ప్రభుత్వ భూమికి సంబంధించినవి 60 , 113, పట్టా భూములకు సంబంధించిన వచ్చినవి, ప్రభుత్వము భూ భారతి చట్టంలో దరఖాస్తు ఇచ్చిన రైతులకు సమస్యలు త్వరలోనే విచారణ జరిపి పరిష్కరింపబడతాయని తాహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం క్రమంలో డిప్యూటీ తాసిల్దార్, రెవిన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది, ఉన్నారు.



# రెవెన్యూ సదస్సులలో రైతులందరూ పాల్గొనాలి

**ప్రజా పక్షం/నల్లగొండ ( కేతేపల్లి) :** ఈనెల 3 నుండి 20 వరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు ఆయా గ్రామాలలోని రైతులందరూ హాజరయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె కేతేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల పై తహసిల్దార్ ,సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.కేతేపల్లి మండలంలో మొదటి రోజు నిర్వహించిన రెవెన్యూ సదస్సులపై వివరాలను ఇన్చార్జి తహసిల్దార్ ఎం ఏ సత్తార్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి దరఖాస్తులు వచ్చాయని,సదస్సులకు ఎంతమంది హాజరయ్యారని? అడిగారు. రెవెన్యూ సదస్సులకు అందరు హాజరవుతున్నారా,ఏమైనా సమస్యలు ఉన్నాయా,అని అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా ఆయా గ్రామాల్లో సదస్సు నిర్వహించే విషయాన్ని ముందే టాంటాం ద్వారా ప్రజలకు తెలియజేయాలని, అంతేకాక గ్రామంలో ఉన్న రైతులందరూ సదస్సుకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కరించాలని ఆమె సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని తెలిపారు.

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** మండలంలో నిర్వహించే










భూభారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగ పరచుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని పిఏపల్లి తహసీల్దార్ జయశ్రీ ఉన్నారు.మంగళవారం మండలంలోని మల్లాపురం గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ఈ సదస్సులో నాయబ్ తహసిల్దార్ శివ శంకర్,ఆర్ఐ శ్రీను నాయక్ కార్యాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం తెలంగాణ భూ భారతి చట్టం 2025 మంగళవారం మండల పరిధిలో, ముడుదండ్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం తహశీల్దార్ శ్రీధర్‌బాబు, డిప్యూటి తహశీల్దార్ గోవర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. చందంపేట మండలంలో 49 దరఖాస్తులు, ముడుదండ్ల గ్రామంలో 45 దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు అలీ ముద్దిన్, వెంకటయ్య, శ్రీనివాస్, గ్రామస్థులు సాధిక్, అనంతగిరి, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల;** తెలంగాణ భూ భారతి చట్టం 2025 ద్వారా చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించునున్నట్లు తహశీల్దార్ హరికృష్ణ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని బ్రహ్మణపల్లి, వంగాల గ్రామాలలో తహశీల్దార్ హరికృష్ణ, డిప్యూటి తహశీల్దార్ నీలిమలు రెండు బృందాలుగా ఏర్పడి రైతుల వద్ద నుండి భూ సమస్యల దరఖాస్తులను స్వీకరించారు బ్రహ్మణపల్లి రెవెన్యూ గ్రామంలో 106 దరఖాస్తులు, వంగాల రెవెన్యూ గ్రామంలో 31 దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. సమస్యల స్థాయిని బట్టి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు.

## బిజెపికి నాయకుల రాజీనామాలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి మండల భాజపా నాయకులు మాజీ ఎంపిటిసి చెనగోని శివ గౌడ్, బిజేవైఎం మండల అధ్యక్షుడు బొడ అంజియాదవ్‌లు మంగళవారం భాజపా జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డికి రాజీనామాలు పంపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి భాజపాలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, కేసుల పాలై హిందు ధర్మ పరిరక్షణ కోసం పనిచేస్తూ పార్టీకి ఎన్నో సేవలందించామని, చింతపల్లి, పిఏపల్లి, దేవరకొండ నాయకుల వర్గపోరుతో కొండమల్లేపల్లి మండల భాజపా నాయకులపై పెత్తనం చేలాయి ఇస్తూ, తమను మానసికంగా దెబ్బతీస్తూ తమను అవమాన పరుస్తున్నట్లు తెలిపారు. అందుకోసమే తాము రాజీనామా చేస్తున్నామని అన్నారు. త్వరలో నిర్ణయం తీసుకొని ఇతర పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్షుడి ఏకగ్రీవం అవాస్తవం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి మండల నూతన భాజపా అధ్యక్షుడు భూతరాజు భరత్ ఏకగ్రీవం అవాస్తవం అని భాజపా మాజీ మండల ఉపాధ్యక్షుడులు కుంభం యాదగిరిగౌడ్, పాక నగేష్‌లు మంగళవారం మండల కేంద్రంలో అన్నారు. నలుగురు సినియర్ నాయకులు ఉండగా, అనుభవం లేని, పోటీలో లేని వ్యక్తిని తెరపైకి తీసుకువచ్చి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి మండల నాయకులను సమీక్షించకుండా సొంత నిర్ణయం తీసుకోవడం మండల నాయకులు ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. జిల్లా అధ్యక్షులు పున పరిశీలన చేసి సరైన వ్యక్తిని మండల అధ్యక్షుడిగా నియమించాలని వారు కోరారు.



## విద్యార్థి దశలోనే మార్షల్ ఆర్ట్స్ విద్య

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** ఈనెల 1వ తేదీన ఖమ్మం లోని వర్తక సంఘ భవనంలో సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే డూ అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో 30వ జాతీయ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలకు పట్టణానికి చెందిన షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా విద్యార్థి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నిర్వాహకులు సుమన్ షోటోఖాన్ చీఫ్ ఆర్గనైజర్ జల్లెల శ్రీనివాసరావు మరియు జె వెంకటరమణ చేతుల మీదుగా మెడల్,సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముమ్మందు మరిన్ని విజయాలు సాధించాలని గెలుపొందిన విద్యార్థిని అభినందించారు. షావలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ డైరెక్టర్ బ్లాక్ బెల్ట్ 7వ డాన్ ఇండియా చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్యను అభ్యసించడంతోపాటు ఇలా పోటీల్లో పాల్గొంటూ తమ శక్తి సామర్థ్యాలతో పాటు మనోధైర్యాన్నీ మెరుగుపరచుకోవాలన్నారు. గెలుపొందిన విద్యార్థిని అభినందించారు.గెలుపొందిన విద్యార్థులు బాలుర బి గ్రూప్ కటాస్ విభాగంలోఅన్నేపర్తి ప్రణవ్ వివస్వాన్ గోల్డ్ మెడల్ కైవసం చేసుకొగా అన్నేపర్తి శివాజీ శర్మ సౌజన్య జాతీయస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న విద్యార్థిని అభినందించారు.




## కల్తీ ఎరువులు, విత్తనాలను అరికట్టాలి




**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** నాణ్యమైన ఎరువులు, మందులు, విత్తనాలను ప్రభుత్వమే గ్రామ పంచాయతీల ద్వారా రైతులకు అందించాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు జ్వాలా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మంగళవారం అఖిల భారత రైతుకూలి సంఘం ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కార్యాలయంలో ఏవో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ వ్యవసాయానికి సరిపడా రైతాంగానికి ఎరువులు, విత్తనాలు, మందులను గ్రామ పంచాయతీల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. లైసెన్సు లేని ఎరువుల కంపెనీల వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలతో జరిగే పంట నష్టాలకు ఆయా కంపెనీలే బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు.వ్యవసాయానికి కేటాయించే రుణాలను 18 నుండి 25 శాతానికి పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పజ్జురు ఉపేంద్ర, వెంకటయ్య, బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్, మామిడాల ప్రవీణ్, రావుల వీరేష్, బి వి చారి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.




## ఒక మార్పు అభివృద్ధికి మలుపు

**ప్రజాపక్షం/దేవరకొండ;** 100 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 5వ వార్డు నందీశ్వర్ నగర్‌లో మునిసిపల్ కమిషనర్ సుదర్శన్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ, తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించడం, వేరు చేసిన చెత్తను మునిసిపల్ స్వచ్ఛ ఆటోకు ఇవ్వాల్సిందిగా , తడి చెత్త నుండి ఇంట్లోనే ఎరువును తయారు చేయడం, ప్లాస్టిక్ వాడకుండా బట్ట సంచులను వాడకం, పట్టణ పరిధిలో ఉన్న వ్యాపారస్థులు, దుకాణాదారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాల్సిందిగా తెలియజేయడం వంటి విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, సినియర్ అసిస్టెంట్ రాకేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్కు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామి ఉత్సవాల ఆహ్వానం





**ప్రజాపక్షం/మర్రిగూడ:** మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలకు ఉత్సవాలకు రావాలని మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి కి శివన్నగూడెం నీలకంఠ రామ లింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ రాపోల్ యాదగిరి యరగండ్లపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. 7న గణపతి పూజ, పుణ్యవచనము మండప పూజ,కాలష పూజ మూల విగ్రహ మూలకు రుద్రభిషేకం, 9న సోమవారం స్వామివారికి పంచామృత అభిషేకం అలంకరణ అర్చన,బోనాల శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,కుక్కదుపు ముత్యాలు గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పులిమామిడి నర్సింహ రెడ్డి,మాధగోని మహేష్ గౌడ్ ,సిలివేరు యాదయ్య. గ్యార వెంకటేష్ ,యరగండ్లపల్లి గౌడ సంగం నాయకులు కుక్కదుపు వెంకటరమణ గౌడ్,జమ్ముల వెంకటేష్ గౌడ్, కుక్కడపు అంజయ్య గౌడ్, ఐతగోని శ్రీరాములు గౌడ్ పాల్గొన్నారు.

## గోమాతలను హింసించుకుంటూ కబేలాలకు తరలిస్తున్న కసాయిలు

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండలంలోని గరికినట్టు తండాకు చెందిన సపవత్ బూరో దగ్గర నల్లగొండకు చెందిన గోవ్యాపారి ఆటో డ్రైవర్ మెగావత్ నరసింహ సహాయంతో రెండు కోడలు, ఐదు ఆవులను ఖరీదు చేసి టాటా ఇంట్రా బండి నెంబర్ టిఎస్ 05యుఈ5049 గల వాహనంలో తాళ్లతో కాళ్ళను కట్టివేసి విచక్షణారహితంగా కనీసం పాడి ఆవులని కనికరం లేకుండా ఒక దానిపై ఒకటి పడవేసి ఆటోలో తరలిస్తుండగా తిరుమలగిరి సాగర్ పోలీస్ సమాచారం తెలుసుకొని వాహనాన్ని హ్యాండ్ ఓవర్ చేసుకొని వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అట్టి పశువుల్ని కామదేను గో సంరక్షణ కేంద్రం నల్లగొండకు తరలించారు.





## రెవెన్యూ సదస్సులో భూ బాధితుల దరఖాస్తులు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండలం లోని గుడిమల్కాపురం కొత్తగూడెం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రెవెన్యూ సదస్సుకు చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి హాజరై భూ బాధితుల దరఖాస్తులు స్వీకరించి దరఖాస్తు కనుగుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జానయ్య, ఆర్ ఐ పాండు, సాయి కుమార్,జూనియర్ అసిస్టెంట్ రాదా, సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల ముఠా అరెస్ట్



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల పరిధిలోని సందీప్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ షాపు నందు నిన్న రాత్రి 12:30 సమయంలో 4 గురు వ్యక్తులు డబ్బులను పందెం గా పెట్టి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు తిరుమలగిరి పోలీస్ వారు అట్టి పేకాట ఆడుతున్న రంగుండ్ల గ్రామస్తులైన ఆంగోతు శ్రావణ్,ఆంగోతు సందీప్ ,మేరవత్ దస్రూ,ఆంగోతు కిషన్,లను పట్టుబడి చేసి వారి నుండి రూ. 4,270 నగదు, 4 మొబైలు ఫోన్స్,3 బైక్ లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరశేఖర్ తెలిపారు.

## క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : క్షయ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండల ప్రభుత్వ దవాఖానలో క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వైద్యాధికారులు డా॥ మనోహర్, డా॥ సాయి శోభా మొబైల్ వ్యాన్ ప్రారంభించి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో టీబీ వ్యాధిని నిర్మూలించాలని, రోగ అనుమానిత కేసులను గుర్తించి వారికి తగిన పరీక్షలు నిర్వహించి తగు చికిత్సలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారిణి డాక్టర్ రుచిరా, మండల ఆరోగ్య కేంద్రం ఆయాశాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సన్నబియ్యం పంపిణీలో సాంకేతిక సమస్యలు

### మోరాయిస్తున్న బయోమెట్రిక్ మిషన్లు
### ఇబ్బంది పడుతున్న రేషన్ కార్డు దారులు...



**ప్రజాపక్షం/నందికొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు ఇస్తున్న సన్న బియ్యానికి మంచి స్పందన లభించి డిమాండ్ ఏర్పడం,వారు ఎంతో ఆనందంగా వాటిని వినియోగిస్తు ఉండటంతో ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి తెల్ల రేషన్ కార్డుదారుల సౌకర్యార్థం రేషన్ దుకాణాల్లో తెలుపు రంగు రేషన్ కార్డు దారులకు రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1 నుంచి ఒకేసారి మూడు నెలల సన్న బియ్యాన్ని పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీనితో చౌక ధరల దుకాణం దగ్గర తెల్ల రేషన్ కార్డు దారులు బారులు తీరారు అయితే రాష్ట్ర ప్రభుత్వం 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం 1 కిలో చొప్పున బియ్యాన్ని ఇస్తూ ఉండటంతో బయోమెట్రిక్ మిషన్ పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కలిపి నెల కోటాకు రెండుసార్లు, చొప్పున మొత్తం మూడు నెలలు కలిపి ఆరుసార్లు వేలిముద్ర వేయాల్సి వస్తుంది అలా వేసే సమయంలో మిషను మోరాయించి సరిగా పనిచేయటం లేదని రెండు నెలలకు మాత్రమే వేలిముద్రను తీసుకొని ఒక నెలకు తీసుకోవడం లేదని దీనితో వినియోగదారులతోపాటు చౌకధర దుకాణ యజమానులు కూడా అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వారు తమ అసహనాన్ని తెలియజేస్తున్నారు.

**వేలిముద్ర మిషను ఇబ్బంది పెడుతున్న మాట వాస్తవమే: ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటయ్య**



గతంలో ఒక నెల రేషన్ బియ్యం కోసం కార్డుదారులు ఒకసారి వేలిముద్ర వేస్తే సరిపోయెదని ఇప్పుడు మూడు నెలలకు కలిపినెలకు రెండు సార్లు చొప్పున ఆరుసార్లు ఒక వ్యక్తి వేదముద్ర వేయాల్సి వస్తుందని దీనితో వేలి ముద్ర మిషన్ పై భారం పడి అది స్పందించడం లేదని తెలిపారు. ఈ విధంగా ఒకరోజు మొత్తంలో 30 మంది కార్డు దారుల కంటే ఎక్కువ మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయలేకపోతున్నామని తెలిపారు. సాంకేతిక నిపుణులతో వేలిముద్ర మిషన్‌ను నవీకరణ చేసి సవరణ చేస్తే సరిగా పనిచేసే అవకాశం ఉందని తెలిపారు.

## విత్తనాలు పంపిణీ

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాణ్యమైన విత్తనాల పంపిణి ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో విత్తనాలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో రైతువేదికలో జరిగిన విత్తనపు కిట్ల పంపిణీ కార్యక్రమానికి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రైతులకు విత్తనపు కిట్లను పంపిణీ చేసారు. విత్తు కొద్ది పంట మరియు యధా బీజం తదా సస్యం అను సామెతలను ఉదహరిస్తూ అధిక దిగుబడులకు రైతులు నాణ్యమైన విత్తనాలను వాడాలన్నారు. ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లాల్లో ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమంలో భాగంగా వివిధ మండల కేంద్రాల్లో సంబంధిత ప్రజా ప్రతినిధుల ద్వార రైతులకు నాణ్యమైన విత్తనపు కిట్లను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా



11,000 రెవెన్యూ గ్రామాల్లో, ప్రతి గ్రామానికి 3 విత్తన కిట్ల చొప్పున 33,000 విత్తనపు కిట్లను పంచడం జరిగిందన్నారు. జిల్లా రైతులకు 10 కిలోల KNM1638 సన్న వరి విత్తనపు వడ్లు, 3 కిలోల MGG385 పెసర విత్తనపు కిట్లను పంపిణీ జరిగిందన్నారు. ప్రతి గ్రామంలోని ఎంపిక చేసిన ముగ్గురు రైతులకు ఏదైనా ఒక విత్తనపు కిట్‌ను అందజేశారన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సోమన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జోజి, సమ్మయ్య, వ్యవసా యాధికారి పి.పాండురంగా చారి, వివిధ క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులైన దయాకర్, నవీనత , అక్షరా, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి

**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధి:** నిజమైన అర్హులకు కాకుండా ఇతరులకు రాజకీయ అండదండలతో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు అన్యాయమని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పలు కాలనీలో పూరి గుడిసెలు ఉన్నవారి ఇండ్లను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలనలో ఇల్లు లేని నిరుపేదలకు అందాల్సిన ఇందిరమ్మ ఇండ్లు రాజకీయ అండదండలతో పక్కదారి వెళ్తున్నాయని అర్హులకు కాకుండా అనర్హులుగా ఉన్నవారికే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం అన్యాయమని అన్నారు. ప్రజా పాలనలో పేదల కోసం సంక్షేమం పథకాలు పేదలకే అందజేస్తాని చెప్తున్న ప్రభుత్వం వారికి ఎలాంటి న్యాయం జరగకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. ఇల్లు, భూమిలేని నిజమైన అర్హులకు



మొదటి ప్రాధాన్యతలో ఇందిరమ్మ ఇండ్లు అందజేయాలని, రాజకీయ అండదండలతో రాజకీయ పలుకుబడితో ఉన్నవారికి మాత్రమే ఇల్లు భూమి ఉన్నవారికి ఇండ్లు కేటాయించడం జరిగిందని, ప్రజాప్రభుత్వం అని గొప్పగా చెప్తున్న రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కేటాయించాల్సింది పోయి ఈ రకంగా అనర్హులకు కేటాయించడం శోచనీయం. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు , మండల ఉపాధ్యక్షులు దయాకర్, అమరేశ్, వాసు, బండమీది నర్సింహులు, రఘుపతి, సురేష్, శివన్న, రామాంజనేయులు, బత్తలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు అభివృద్ధికి ప్రభుత్వ విప్ నిరంతర కృషి

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** ఆలేరు అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య జన్మదినం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు నియోజకవర్గం పర్యటిస్తూ 1500 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఓబిసి మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ తెలిపారు. 1500 కోట్లతో అభివృద్ధి పనులకు పునాది రాయి వేయడంతో ఆలేరు ప్రజల ఆశలు నెరవేరబోతుందని, మండలంలోని 310 మంది ఇం దిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, 91 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నారు. ఈనెల 6వ తేదీన తుర్కపల్లి మండలంలో జరిగే ముఖ్యమంత్రి పర్యటనకు పెద్ద సంఖ్యలో నా యకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బిసి,ఎస్సి,ఎస్టీల త్యాగాలు అగ్రకులాల భోగాలు




**ప్రజాపక్షం/భువనగిరి** : తెలంగాణ సాధన కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు 1200 మంది ప్రాణ త్యాగం చేస్తె వచ్చిన తెలంగాణలో భోగాలు మాత్రం అగ్రకుల రెడ్డి, రావులు అనుభవిస్తున్నారని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అమరవీరుల స్థూపాలకు తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ అమరవీరుల స్థూపం అని రాసి పెట్టాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశానుసారం భువనగిరిలోని అమరవీరుల స్థూపానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ అమరవీరుల స్థూపం అని పెయింట్ తో రాసారు. రాబోయే రోజుల్లో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు రాజ్యాధికారంలోకి రావాలని ఈ ప్రజలు రాజ్యాధికారంలోకి వచ్చినప్పుడే ఈ 1200 మంది అమరవీరులకు అసలైన నివాళి అర్పించినట్టని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి,ఎస్సి,ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు వినోద్ యాదవ్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు లింగస్వామి, శాంతి కుమార్, శివ, శ్రీకాంత్, రాకేష్, మహేష్, నరేందర్, సాయి పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులోని దరఖాస్తులకు పరిష్కారం లభించేనా

**ప్రజాపక్షం/ ఉండవెల్లి** : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి రైతు ఇచ్చిన దరఖాస్తును పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం అల్లంపూరు మండల పరిధిలోని రాలంపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు తాసిల్దారు మంజుల ఆధ్వర్యంలో కొనసాగింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు రైతుల సమస్యల పై 35 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. పరిశీలన నిమిత్తం పరిష్కరిస్తామని తాసిల్దార్ మంజుల తెలిపారు. గ్రామంలోని రైతు మద్దిలేటి సర్వేనెంబర్ 149లో ఒకే కుటుంబంలోని ఎనిమిది మంది అన్నదమ్ములు ఉన్నట్లు. ధరణి వచ్చిన అనంతరం ఐదు మం దిని నమోదు చేసినట్లు రైతు తెలిపారు. అనేక పొకపాటు తప్పు లు జరగడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వా రు తెలిపారు. ఇలాగ రైతులు అనేక సమస్యలపై రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు అందజేసినట్లు రైతులు పేర్కొన్నారు. ఇచ్చిన దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందా లేదా అని రైతుల ఆశతో ఎదురుచూస్తున్నా రు. ఉండవెల్లి మండల పరిధిలోని రెవెన్యూ సదస్సులు మెన్నిపాడు లో 21దరఖాస్తులు చిన్న ఆముదాలపాడులో 15 దరఖాస్తులు రై తులు అందజేసినట్లు తాసిల్దార్ ప్రభాకర్ తెలిపారు. పరిశీలించిన అనంతరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

